# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ**
**తేదీ : 27.5.2017**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: రేషనలైజేషన్ పేరుతో స్కూళ్ళ మూసివేత ఆలోచనను ఉపసంహరించుకోవాలని కోరుతూ ...**

విద్యార్థుల సంఖ్య 20 కంటే తక్కువ ఉన్న ప్రాథమిక పాఠశాలలు, 50 కంటే తక్కువగా ఉన్న హైస్కూళ్ళను మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

నివాసానికి ఒక కి॥మీ॥ పరిధిలో ప్రాథమిక పాఠశాల ఉండాలని విద్యా హక్కు చట్టం నిర్దేశించింది. అంటే విద్యార్థుల సంఖ్యను బట్టి స్కూలు నడపడమో, మూసేయ్యడమో నిర్ణయించే యాంత్రిక పద్ధతి కాదు. అందువల్ల దీనిని విరమించుకోవాలి.

ఒక పక్క వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కానీ వాటిని భర్తీ చేయడం లేదు. అవసరమైన చోట్ల ఖాళీలను భర్తీ చేయడం అనే బాధ్యతను విస్మరించి విద్యార్థులు తగినంతమంది లేరని స్కూళ్ళను తొలగించడం సరిగాదు. ఇటీవల వచ్చిన 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు మంచి ఫలితాలు సాధించిన సంగతి మరువరాదు. మౌలిక సౌకర్యాలు కల్పిస్తే విద్యార్థులు తగినంత మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతారన్నది స్పష్టం అవుతోంది.

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రతి ఏడూ టీచర్ల నియామకం జరపాలి. అది చేయకుండా ఒక ఏడాది విద్యార్థుల సంఖ్యను బట్టి స్కూలు మూత వేయడం విద్యా రంగంలో ప్రభుత్వం బాధ్యతను విస్మరించడమే.

ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి ఇచ్చిన హామీని విస్మరించిన ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో 9000 స్కూళ్ళు మూసివేయడం ప్రజా సంక్షేమాన్ని విస్మరించడమే. వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లోనూ దళితులు, ఇతర పేదలు నివసించే ప్రాంతాల్లో రేషనలైజేషన్ పేరుతో స్కూళ్ళను మూసివేస్తే చాలామంది విద్యకు దూరం అవుతారు. డ్రాపౌట్లు పెరుగుతాయి. వెనుకబాటుతనాన్ని అధిగమించడానికి ముఖ్యసాధనంగా ఉన్నచదువును వారి నుండి దూరం చేయడమంటే వారిని శాశ్వతంగా అభివృద్ధికి దూరం చేయడమే.

కనుక ప్రభుత్వం తక్షణమే రేషనలైజేషన్ చర్యలను ఉపసంహరించుకొని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలను కొనసాగించాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి